# నా హీరో ఫీట్సు

చేపూరి శ్రీరామారావు - (18 సం), తుని.

ఇది నాకు ఎనిమి దేళ్ళున్నప్పుడు జరిగిన సంగతి. నాకు చిన్నప్పటి నుంచీ సినిమాలంటే బలే ఇష్టం. అందరికీ ఇష్టమే కాని నా పద్ధతి వేరు. నేను సినిమా చూశానంటే చూసినట్టుండను. అదే నాలో ఉన్న గొప్ప చిక్కు.

నేను ఆ సినిమాలో హీరో చేసిన ఫీట్సు అన్నీ జ్ఞాపకంవుంచుకుని మాయింటి పొరుగునున్న హరినీ, అవతలింటి ఆనంద్‌ను పిలిచి మా గొడ్లో మధ్యాహ్నంవేళ తూ. చ. తప్పకుండా ఆడేవాణ్ణి. మధ్యాహ్నం నాన్నగారు ఆఫీసుకు పోతారు. అమ్మ నిద్దరోతుంది. అన్న స్కూలుకెళ్తాడు. అదే మా తీరికసమయం. నాన్నగారు లెక్కలు చేయమనరు. అమ్మ ఏ పనీ చెప్పదు. అలాంటి సమయంలో మంచి ఉషారుగా ఎంత ఎండలోనైనా సరే ఆడుకొనే వాళ్లం.

నేను రాజకుమారుడను. ఆనంద్‌కు కొంచెం ఆడ పోలిక లుండటంవల్ల వాడు రాజకుమార్తె. ఇక మా హరిగాడు విలన్. ఇవి మా పాత్రలు. సమయానుకూలంగా వీలునుబట్టి మా పాత్రలు మారేవి అనుకోండి. మా పెరటి జామిచెట్టు ఎండిన కొమ్మలు మాఖడ్గ రాజంబులు. ఇంక అశ్వాలంటారా, జామిచెట్టు పలవలూ, దక్షిణంవైపు పిట్టగోడలూను. ఇలా అప్పటి కప్పుడు వలయు పరికరాలు సమకూర్చుకునే వాళ్ళం.

ఆవేళ ఆదివారం. మా ప్రోగ్రాం ప్రకారం మాయింటి పెరట్లో సరిగా మట్ట మధ్యాహ్నం అంతా పడుకొనే వేళకి సమావేశమయ్యాము. మే మిలా ఆడుకొంటున్నాము. నేను జామిచెట్టు ప్రక్కనున్న రాళ్లగుట్ట మీదనుంచి వీరావేశంగా క్రింద కురికి యుద్ధం చేస్తున్నాను. దూరంగా ఆనంద్ నే తెచ్చిచ్చిన మానాన్నగారి మల్లుపంచె కట్టుకుని (చీరలాగ) నిలబడ్డాడు. ఇంతలో వాడు ఒక్క అరుపు అరి


మరువపద్దు! అక్టోబరు రేడియో నెల!

త్వరపడండి

ప్రతియింటిని PHILIPS రేడియోతో

అలంకరించండి

**BCA 416 A**

5 వాల్వులు, 4 బాండ్సు, ఎ. సి. కరెంటుపై పనిచేయు
అందమైన, శ్రేష్టమైన రేడియో

వెల: రు. 365/-

ఫిలిప్స రేడియో నే కొనండి

[రేడియో నెలలో కొనువారికి ఏరియల్ సామగ్రి, మూడు నెలల లైసెన్సు మా చే కన్సెషన్‌గా ఇవ్వబడును.]

పలసినవారు: ★

మోడరన్ ఆటో స్టోర్సు

[షోరూము: మారుతి సినిమా దగ్గర]

కాన్వెంటు వీధి : : విజయవాడ-1

## ముద్దునడకలు

చైనా అను దేశ మెప్పు
డైనా విన్నావా?
క్వైనా అను మందు నెప్పు
డైనా కొన్నావా?
మైనా అనుపిట్ట నెప్పు
డైనా కన్నావా?

పైనాపిలు పండు నెప్పు
డైనా తిన్నావా?
కారునెక్కి రోజా షి.
కారు కెళ్ళినావా?
తారు రోడ్డుమీద కాలు
జారి త్రుళ్ళినావా?

దూరతీరమేగి వాన
కారులోపు రావా?
దారవారితోట నేతి-
బీరకాయ తేవా?

మందువేసవగుట వాన
లుండ నేర విచట.
ఎండివాడినట్టి పూల
దండ వాననెచట?
చెండుతీసి ఒక్క దార
పుండ చుట్టు మచట.
పండువంటి చిన్నబిడ్డ
లుండ ముద్దముచ్చట.

నేతి పద్మావతి (10 సం॥లు.)


పసిపిల్లల లివర్, స్ప్లీన్ వ్యాధులకు

### జమ్మి వారి "లివర్ క్యూర్"

### నెలసరి మకాములు.

రోగుల సదుపాయం కొరకు, ఈ దిగువ తెలిపిన ప్రదేశాలలో నెలనెలా అదే నియమిత తేదీలలో మా డాక్టరును సంప్రతించుటకు ఏర్పాటు గావించబడినవి.

సంప్రతించు వేళలు { ఉదయం: 9 గం॥ నుండి 11 గం॥ వరకు మాత్రమే
మధ్యాహ్నం: 3 గం॥ నుండి సా॥ 5 గం॥ వరకు మాత్రమే

| ఊరు | తేది | విలాసము |
| --- | --- | --- |
| గుంటూరు | 14-వ తేది (2 పూటలూ) | మె॥ జయా మెడికల్స్, మెయిన్‌రోడ్డు. |
| మచిలీపట్నం | 16-వ తేది (2 పూటలూ) | మె॥ ఆనందా ఫార్మసీ, కెమిస్టులు, మెయిన్‌రోడ్డు |
| ఏలూరు | 18 వ తేదీ (2 పూటలూ) | మె॥ రాధాకృష్ణ మెడికల్ స్టోర్సు, |
| రాజమండ్రి | 19 వ తేది (2 పూటలూ) | మె॥ ఈశ్వరదాస్ & కంపెనీ, మెయిన్‌రోడ్డు. |
| కాకినాడ | 20-వ తేది (2 పూటలూ) | మె॥ వి. ఎల్. మూర్తి & సన్, కెమిస్టులు, డ్రగ్గిస్టులు, మార్కెట్ రోడ్డు. |
| విశాఖపట్టణం | 21-వ తేది (2పూటలూ) | మె॥ వైజాగ్ మెడికల్ స్టోర్స్, మెయిన్‌రోడ్డు. |

### జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్

హెడ్డాఫీసు — మద్రాసు 4.

గవర్నరుపేట, విజయవాడ. ఓరుగంటివారివీధి, విజయనగరం.


## నా హీరోషిప్పు

చాడు: "బాబోయ్ పామురా! పాము! రక్షించండి!" అంటూ, గబాల్న మహా భయంకర పోరాటంలో, క్రిందా మీదా కానక దొర్లుతున్న మామీద గెంతాడు. మరి పామంటే మాకూ భయమే కదా! ఎందుకైనా పైన వాడే వున్నాడు, వాడినే కుట్టుతుందని ముగ్గురమూ చాప చుట్టుకున్నట్టుగా ఉండిపోయాం! ఇంతలో నేను హీరోనన్న విషయం నాకుస్ఫురించింది. వెంటనే ఉండండ్రా! పామైనా గీమైనా సరే మదీయ ఖడ్గరాజంబుతో ఇదే తుక్కు-తుక్కు చేసేస్తా, భయపడకండి" అంటూ నా మీద పడిన ఆనంద్‌ను తోసి పారేసి వాడు చూపించిన చోట చూస్తే చిత్రం-మా ఆనంద్‌ను కాదు కాదు రాజకుమార్తెను అమాంతంగా భయపెట్టిన మహా ఘోర భయంకర కీటకాధము డింకా అక్కడే ఉన్నాడు. ఇంతకీ అదేమిటంటే ఒక ఊసరవెల్లి. ఇదంటే ఆనంద్‌కు బ్రహ్మాండమైన భయం.

అయితే నేను హీరోనన్న విషయం మీకు తెల్సుకదూ: వెంటనే నా ఖడ్గంబు తీసుకొని దాన్ని సంహరించడానికి లంఘించాను నా తీవ్ర ధాటికది తాళజాలక పారిపోయింది. దాన్ని కొడదామని ఎత్తిన దెబ్బ విలన్ హరికి గట్టిగా తగిలింది. "చచ్చాను రోయ్" అని అరుచుకుంటూ వాడు పెడబొబ్బ లెట్తూ ఉక్రోషం పట్టలేక ప్రక్కనున్న కంకరరాయి తీసుకొని అమాంతం నా మీద విసిరేశాడు. నేను హీరో కదూ! అందుచేత ఆ దెబ్బ తప్పించుకొన్నాను.

విధివశాత్తూ అది అలాపోయిసిట్ట గోడదాటి ప్రక్కింటి పెరట్లోకి అప్పుడే వచ్చిన ప్లీడరు గారిని ఓ ముద్దుపెట్టుకుంది. ఇంకేముంది, దాంతో పెద్దగలాటా అయింది. ప్రక్కింటి ప్లీడరుగారు పెద్దకేక లెట్తూ వీధిలోకి వచ్చారు. దాంతో మరి నలుగురు పెద్దమనుషులూ మా వీధి తలుపుతట్టి మంచినిద్రలో వున్న మా నాన్న గారిని లేపారు. వీళ్లందరూ పెరట్లోకి వచ్చారు. అదేసమయాన హరినాన్న, ఆనంద్ నాన్న ఈ సంగతి విని మా పెరట్లోకివచ్చారు. మేము ముగ్గురమూ చిక్కుకుపోయాము. మా నాన్న గారు, హరినాన్న, ఆనంద్ నాన్న, ప్లీడరుగారిని సమాధాన పరిచి పంపేశారు. హరి, ఆనంద్ వాళ్ళతండ్రులతో వాళ్లిండ్లకి వెళ్లిపోయారు. ఇక మా పెరట్లో మిగిలినదల్లా మా నాన్న గారూ నేనూ. నా పై ప్రాణాలు పైనే ఎగిరిపోయాయి. ఆయన మదీయ ఖడ్గరాజంబు నూడ లాక్కొని దాంతో వీపుమీద రెండు దెబ్బలు చదివించారు. అంతటితో వూరుకోక ఆయన "వెధవాయ్ ఇదిటోయ్ నీవు చేస్తున్న పని? చదువూ సంధ్యా మానేసి మళ్ళీ ఈ వెధవ వేషాలువెయ్యి, ఒళ్ళు చీరేస్తా" అంటూ చల్లని ఆశీర్వాదాలు చేశారు. ఇంక ఆ దెబ్బతో నేను మళ్లీ సినీమా వేషాలువేస్తే ఒట్టు.

బాలలూ! మీరు సినీమాలు చూస్తే చూడొచ్చు కాని అంతటితో వూరుకోండి. నాకు మల్లే హీరో ఫీట్సు చేయకండి. చూచిన చిత్రంలో మంచిని మాత్రమే గ్రహించి మన విద్యాబుద్ధులు పెంపొందించుకోవాలని నాచిన్న సలహా. మరి మీ అందరకూ నా దసరా జేజేలు. ★



దసరా పులివేషం

—గోవాడ జయప్రభావతి (15) విజయవాడ.